సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 30, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ ప్రెసిడెంట్



## సింగం లక్ష్మికి బెస్ట్ అవార్డు

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 ఈ ఎన్ రిచ్ డిస్ట్రిక్ట్ అవార్డు కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ యందు జరిగిన కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ ప్రెసిడెంట్ లయన్ లక్ష్మి సింగంకి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు 20, 23, 24 డిస్ట్రిక్ట్ గవర్నర్ జిఏటి చైర్ పర్సన్ పీఎంజేఎఫ్ లయన్ సిహెచ్ శివప్రసాద్ చేతులమీదుగా ఆదివారం తీసుకోవడం జరిగింది.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు కృషి చేస్తా

## టియుడబ్ల్యూజె యూనియన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డి సస్పెన్షన్

## టీయుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ యూత్ హాస్టల్లో ఆదివారం జరిగిన టీయూడ బ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందేవిధంగా కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్, ఖమ్మం, జిల్లాల తర్వాత నల్లగొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా కృషి చేస్తామని తెలిపారు. మండలాల వారిగా ఇప్పటికే ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు ఇవ్వాల్సిందిగా కోరామని, సుమారు 80 శాతం మంది జర్నలిస్టులు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇండ్ల స్థలాల కోసం చేసుకున్న దరఖాస్తులను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కలిమెకొలను శ్రీనివాస్ రెడ్డికి త్వరలోనే అందజేస్తానని పేర్కొ న్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా



మిగతా 2లో





శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలుగా కావస్తుండడం... దసరా, దీపావళి పండుగలు వస్తుండడంతో ఇన్నాళ్లు పదవుల కోసం ఎదురుచూస్తూ ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవులను ఆశిస్తున్నారు. ఎన్నికలకు ముందు కొందరు... అధికారంలోకి వచ్చాక మరి కొందరు పార్టీలోకి వలస వచ్చారు. ముఖ్యంగా బిఆర్ఎస్ నుంచి అధిక సంఖ్యలో వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పూర్వ వైభవం కోసం శ్రమించిన క్యాడర్ నామినేటెడ్ పదవుల కోసం ముఖ్యనేతల వద్ద పైరవీలు చేసుకోవడం మొదలైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో ముగ్గురు నేతల పెత్తనంలో

# మార్కెట్ చైర్మన్ పదవికి పోటాపోటీ

## - నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపులు

## - దసరా లోపు కేటాయింపు ఉంటుందన్న ముఖ్యనేతలు

## - తుంగతుర్తిలో మాజీ మంత్రి మాటే శాసనం

నామినేటెడ్ పోస్టుల్లో ముఖ్యమైన శాలిగౌరారం మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందోనన్న చర్చ జోరుగా జరుగుతుంది. తుంగతుర్తి రాజకీయాలను శాసించిన వ్యక్తిగా దామోదర్ రెడ్డి పేరు ఉంది. ప్రస్తుత తరుణంలో తుంగతుర్తి, తిరుమలగిరి, శాలిగౌరారం, మోత్కూరు వ్యవసాయ మార్కెట్ల చైర్మన్‌ల నియామక ప్రక్రియ ప్రారంభమైనట్లు ఇందుకుగాను మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన తనతో పాటు వెన్నంటి ఉన్న వారి పేర్లను సూచించే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలుస్తుంది. తుంగతుర్తి శాసనసభ్యునిగా మందుల సామేల్ గెలిచిన అనంతరం నామినేటెడ్ పోస్టులలో గతంలో సామేల్ వెంట ఉన్న వారికి నామినేటెడ్ పోస్టులు వచ్చే అవకాశం ఉందని బహిరంగంగానే అనుకోవడం గమనార్హం. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత గ్రామం శాలి గౌరారం మండలం కావడంతో ఎంపీ ప్రసన్నం లభిస్తేనే మార్కెట్ కమిటీ పీఠం దక్కుతుందని ఆశావాహులు ఎంపీ చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తజన సందోహం



2యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం.2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

సూర్య



# జమ్ముల వెంకటేష్ గౌడ్‌కు దక్కిన గౌరవం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన జమ్ముల వెంకటేష్ గౌడ్ మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. మొదటినుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులలో ఒకరిగా ఆయనకు పేరుంది. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్‌కు అత్యంత సన్నితుడుగా ఉంటూ గ్రామంలో పార్టీ బలోపేతం కోసం జమ్మల కృషి చేశారు. ఒక కార్యకర్త నుండి కాంగ్రెస్ యూత్ సభ్యులను సమీకరణ చేయడంలో చురుకుగా పాల్గొన్నారు. మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సన్నిహితులు స్నేహితులు పార్టీ కార్యకర్తలు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మేకల జగన్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల జగన్ రెడ్డి మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అంతకు ముందు ఆయన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. తనను నియమించినందుకు ఆయన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నక్క శ్రీనివాస్‌ను వరించిన మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని రా0రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్ మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి వరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు నియమక పత్రాలు జారీ చేసినట్లు మార్కెట్ కమిటీ సీఈఓ ప్రకటనలో తెలిపారు. కాగా శ్రీనివాస్ యాదవ్ గతంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాను, శివన్నగూడ సొసైటీ బ్యాంకు డైరెక్టర్ గాను పని చేశారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేశారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్రావుకు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్నేహితులు బంధువులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మార్కెట్ చైర్మన్ పదవికి పోటాపోటీ

(మొదటిపేజీ తరువాయి)

మార్కెట్ చైర్మన్ నియామకల్లో దామోదర్ రెడ్డి దే నిర్ణయం అవుతుందనే మాట ఎంతవరకు నిజమవుతుందో అధికారికంగా పేరు వెలుబడిన తర్వాత తెలుస్తుంది అప్పటిదాకా వస్తున్న పేర్లు వాస్తమా? కాదా? నియోజకవర్గంలో చర్చ జరిగే అవకాశం ఉంది.!

# ఘనంగా కాసుల రఘునందన్ గౌడ్ జన్మదిన వేడుకలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి సమక్షంలో పింగల్ అన్న సేవాదల్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోళి పింగల్ రెడ్డి కాసుల రఘునందన్ గౌడ్ చేత కేక్ కట్ చేయించి శాలుతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా పింగల్ అన్న సేవాదల్ సభ్యులు రఘునందన్ గౌడ్ జన్మదినం సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి,ఎలుగల నరేందర్,నాయకులు బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పొట్ట నవీన్‌కుమార్,నారగోని మహేష్ గౌడ్,పిట్టల శ్రీనివాస్,కుశంగుల గణేష్,కాసుల అజయ్‌కుమార్ గౌడ్,తంతరపల్లి రవి,వేముల శ్రీకాంత్,మహేష్,కట్ట ప్రభాకర్,కాసుల సాయి గౌడ్,రఘు,ప్రశాంత్ రెడ్డి,మున్నా,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి



గుండాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే మహాత్మ సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్మాణ కమిటీ చైర్మన్ నల్ల సోమల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విగ్రహ నిర్మాణ కమిటీ సమావేశం పాల్గొని మాట్లాడుతు బడుగు బలహీన అనగారిగా వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తుల ఆశయాలను భావితరాలకు తెలియపరచాలని అన్నారు రాజకీయాలకు అతీతంగా మండల కేంద్రంలో సమావేశంలో అధిక మొత్తంలో సభ్యులు పాల్గొని నిర్మాణ కమిటీ బాధ్యతలను తీసుకున్నారు. ఇందులో నిర్మాణ కమిటీ చైర్మన్ నల్ల సోమల్లయ్య వైస్ చైర్మన్ ఈరస్తులకు యాదగిరి గౌడతో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డమీద పాండరి ఎండి.షర్ఫుద్దీన్ కుసుమనహరిచంద్ర చిందం ప్రకాష్ నల్ల సుభాష్ చంద్ర, మల్లికార్జున్దేవన లింగయ్య పొడిచేటి వెంకన్న మధ్య పురం రాజు పూతరమైన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుల నగేష్‌కు సన్మానం



శాలిగౌరారం, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి "అక్షర ప్రతిభ" పురస్కారానికి మండలం లోని అడ్లూరు గ్రామానికి చెందిన తుల నగేష్ ఎంపిక య్యారు. అక్షర ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయిలో "అక్షర ప్రతిభ" పురస్కారానికి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఎంపికైన ఉపాధ్యాయులకు శనివారం రాత్రి సూర్యాపేటలోని లక్ష్మీ గార్డెన్లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం తుల నగేష్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (చెరువు గట్టు)లో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# పురాతన దేవాలయాల పై చిన్న చూపు

## - శిథిలావస్థకు చేరిన ఆకారం సూర్యదేవాలయం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : నాడు ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లిన సూర్యదేవాలయం నేడు దేవాలయ శాఖ నిర్లక్ష్యం,పాలకుల అలసత్వం వల్ల ఉనికినే కోల్పోయింది. ఒకప్పుడు నిత్యం పూజలు, ధూప దీప నైవేద్యాలతో భక్తుల సందడితో కలకలలాడేనా సూర్యదేవాలయం నేడు కళా విహీనంగా తయారైంది. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామ చివరలో 13వ శతాబ్దంలోని కాకతీయ రాజుల సంస్థానాదిశులు నిర్మించిన సూర్య దేవాలయం ప్రస్తుతం పూర్తిగా శిథిల వ్యవస్థలో, చుట్టూ పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుంది. రాష్ట్రంలోని రెండో ఆలయంగా ఉన్న ఈ సూర్య దేవాలయాన్ని పునరుద్ధరించి ప్రాచీన శిల్ప వైభవాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు కృషి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

టియుడబ్ల్యూజెఐజేయు యూనియన్ ద్వారానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. గత 10 ఏండ్లుగా జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని టీయూడబ్ల్యూజే (ఐజేయు) వర్కింగ్ జర్నలిస్టుల పక్షాన నిరంతరం కృషి చేస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌లో పనిచేస్తూ యూనియన్‌కు వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. గతంలో కొన్ని సంవత్సరాలుగా జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కొనసాగిన పులిమామిడి మహేందర్ రెడ్డి (ఆంధ్రజ్యోతి) కొన్ని రోజులుగా యూనియన్ నిబంధనలకు వ్యతిరేకంగా వేరే యూనియన్‌తో కూడి యూనియన్ నియమాలను అధిక్రమించారని యూనియన్ అభివృద్ధికి ఆటంకాలు కలిగించే పలు కార్యక్రమాలు చేపడుతున్నందున జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని బాధ్యతను తొలగిస్తూ, యూనియన్ నుండి బహిష్కరిస్తున్నట్టు జిల్లా కార్యవర్గ సమావేశం అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా తీర్మానించనైనదన్నారు. ఆ స్థానంలో జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా కనిమల నాగయ్య (ఆంధ్రజ్యోతి)ను, కార్యదర్శిగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షునిగా మాధురి యాదగిరిలను ఎన్నుకొని మెమోంటోతో సన్మానించారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఐజెయు నాయకులు దోసపాటి సత్యనారాయణ, రాష్ట్ర అడ్‌హక్ కమిటీ సభ్యులు గిరిధర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దొటి శ్రీనివాస్, టియుడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అహ్మద్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ ముదిరాజ్, జర్నలిస్ట్ నాయకులు దోసకాయల లింగయ్య, వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్ రెడ్డి, నాతి రమేష్, రాంరెడ్డి, తల్లం శ్రీను, బచ్చులకూర వెంకన్న, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి జోడోలో శాలిగౌరారం వాసికి రజత పథకం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలంలోని ఎన్జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన పుట్ట ప్రతీక్ గౌడ్ కు యు 14 జిల్లాస్థాయి యు 14 రాష్ట్రస్థాయి జోడు గేమ్లో సెప్టెంబర్ 24, 25,26 తారీకున వరంగల్ లో జరిగిన కాంపిటీషన్లో పాల్గొని "రజత పథకం" సాధించి మండలంలో గౌరవాన్ని పొందారు. ఈ విద్యార్థి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ అకింపేటలో 9వ తరగతి చదువుతున్నాడు. ఇంత చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని మొదట ప్రాధాన్యత గోల్డ్ మెడల్ సాధించినందుకు విద్యార్థి ప్రతీక్ గౌడ్‌ను పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# నలమాద పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఇరిగేషన్ శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి మరణిం చిన విషయం తెలుసుకొని ఆదివారం హైదరాబాద్‌లో వారి స్వగృహంలో నలమాద పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి పరామ ర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన ఎమ్మెల్యే బాలు నాయక్. వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు పాల్గొన్నారు.

# "ఏఈఓ నుండి ఏఈఈ"గా గోపి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దుపహాడ్ క్లస్టర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) విధులు నిర్వహించిన కారింగుల గోపి ఇటీవల విడుదల అయిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) ఫలితాల్లో ఇరిగేషన్ శాఖలో ఏఈఈ ఉద్యోగం సాధించి ఏఈఓ ఉద్యోగానికి రాజీనామా చేసి చౌటుప్పల్‌లో ఈ నెల 27న ఏఈఈ ఉద్యోగంలో జాయిన్ అయ్యాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 2018 నుండి ఆరున్నర ఏళ్లు దూపహాడ్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) పని చేయడం తన అదృష్టమని, ఆరేళ్లలో తనకు రైతులతో గల అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రైతు సమాచార సమగ్ర సర్వే, భూసార పరీక్ష, రైతుబంధు, రైతు బీమా, పిఎం కిసాన్, పంటల నమోదు, పంటనష్టం సర్వే, పంట కోత ప్రయోగాలు, ధాన్యం సేకరణ, ప్రస్తుత రుణమాఫీ మొదలగు రైతు సంక్షేమ పథకాల అమలులో తనకు సహకరించిన దూపహాడ్ క్లస్టర్ సమస్త రైతులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అభ్యుదయ రైతులకు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్లకు, ఎరువుల డీలర్లకు, సొసైటీ సభ్యులు, తదితరులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి కొత్తగా చేరిన ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవాలని, మరెన్నో అత్యున్నత స్థానాలు చేరాలని క్లస్టర్ రైతులు ఆకాంక్షించారు.

## అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా మల్లెపాక రవీందర్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : అక్షర ఫౌండేషన్-రాష్ట్రస్థాయి ప్రతిభాపురస్కారాల ప్రధానోత్సవం-2024కి గాను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం సుర్యాపేట జిల్లా కేంద్రంలో లక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన అవార్డుకార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ్ కుమార్ రెడ్డి, విచ్చేసిన ముఖ్య అతిథులచేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ నా కృషిని, పనితీరును, ప్రతిభను గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగాఎంపిక చేసినందుకు అక్షర ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్-తెలంగాణ, సూర్యాపేటలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# చైర్మన్‌ను అవమానించడం పై తీవ్ర ఖండన



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ ఎస్సీ, ఎస్టీల హక్కుల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మెదక్ జిల్లాలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ తెలిపారు. ఆదివారం మోత్కూర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తి ర్యాంక్ కలిగి, విచక్షణ అధికారాలు కలిగిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను అవమానించడానికి ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలన్నారు. అవమానించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఈ అంశం పై రాష్ట్ర ముఖ్య మంత్రి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి భవిష్యత్ లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల వీరపెద్దులు, జిట్ట సోమయ్య, గడ్డం నర్సయ్య, కూరెళ్ల రమేష్, కూరెళ్ల నర్సింహా, పల్లె నవీన్, కూరెళ్ల చంద్ర శేఖర్, గుగ్గిళ్ళ కృష్ణ, చెడిపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాల విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థినులు కరాటేలో బంగారు పతకాలు సాధించినట్టు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో శనివారం నిర్వహించిన 22వ జాతీయ కరాటే - కుంగ్ - ఫూ ఛాంపియన్షిప్ పోటీలో డిప్లొమా రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు సింధు, సంధ్య, అఖిల బంగారు పతకాలు సాధించినట్టు తెలిపారు.



బహుమతులు అందుకున్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కరాటే శిక్షకురాలు మాధవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



కోదాడ, మేజర్‌న్యూస్ : సామాజిక సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకంగా ఉంటుందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పేర్కొన్నారు కోదాడ అవోపా 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక గుడు గుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పరుల హితం కోసం ఇతరులకు పలు రకాల సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. కోదాడలో రెండు దశాబ్దాలుగా అవోపా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య మహిళలు సేవా రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా రాణించాలన్నారు. అనంతరం 2024- 26 సంవత్సరానికి ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గం ప్రమాణం చేశారు. స్థానిక ఆవాపా నాయకులు పాల్గొన్నారు.

# దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా జానారెడ్డిని కలిసిన తగుల్ల సర్వయ్య



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన శుభ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగుల్ల సర్వయ్య ఆదివారం మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి తన ఎన్నికకు సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా జానారెడ్డి తగుల్ల సర్వయ్యను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్వయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించినందుకు పెద్దలు జానారెడ్డి జైవీర్ రెడ్డి రఘువీర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి జాల చిన్న సత్తయ్య మేడి వెంకన్న కూరాకుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# చెరువును తలపిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం

## - ఏ మాత్రం కాలు జారిన ఇక అంతే సంగతులు

## - ఈగలు దోమలు బెడదతో విద్యార్థినులకు తప్పని తిప్పలు

## - నీళ్లు నిలుచున్న చోట కనీసం మట్టి పోయకుండా నిర్లక్ష్యం చేస్తున్న గురుకుల పాఠశాల యాజమాన్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయం వర్షం నీళ్ళతో చెరువును తలపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ మాత్రం వర్షం వచ్చిన కార్యాలయం ముందు వర్షం నీళ్లు నిలుస్తున్నాయి. వర్షం నీళ్లు నిలుచున్న చోట కనీసం మట్టిని పోయకుండా గురుకుల పాఠశాల యజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అసలే వర్షాకాలం ఒకసారి వర్షం వచ్చిందంటే చాలు పాఠశాల ఆవరణలో గుంటలలో నీళ్లు నిలిచి ఎక్కడికి వెళ్లకుండా అక్కడే ఉంటున్నాయి. దీంతో ఈగలు, దోమలుతో గురుకుల పాఠశాల విద్యార్థినులు అవస్థలు పడుతునట్లు తెలుస్తుంది. ఉదయం టిఫిన్, మధ్యహ్నం భోజనానికి హాస్టల్ వైపు వెళ్లాలంటే విద్యార్థినిలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు వాపోతున్నారు. ప్రతి రోజూ గురుకుల పాఠశాల యాజమాన్యం నీళ నిలుచున్న చోట నుండి హాస్టల్ వైపు వెళుతున్న యజమాన్యం అలానే చూస్తూ హాస్టల్ వైపు వెళుతున్నట్లు గమనార్హం. వర్షం నీళ్లు నిలుచు నిలుచుండడంతో పాకూరు చేరి విద్యార్థులు కాలుజారి పోయే ప్రమాదం ఉన్నట్లు విద్యానీర్థులు తల్లిదండ్రులు చెబుతున్నారు. గురుకుల పాఠశాల స్థలంలో ఆడుకుందామంటే ఎక్కడ పడిపోతామనే భయంతో ఉన్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, పాఠశాల యజమాన్యం వర్షం నీళ్ళు నిలుచున్న చోట మట్టిని పోయించి నీళ్లు నిలువకుండ చదును చేయాలని గురుకుల పాఠశాల విద్యార్థినిలు వేడుకుంటున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నియామకము



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా దొంతం అలివేలు నియమితులయ్యారు. చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దొంతం సంజీవరెడ్డి సతీమణి అలివేలు నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా నాయకులు గోవర్ధన్, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, తక్కలపెల్లి గ్రామం చెందిన మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, పీకే మల్లేపల్లి గ్రామానికి చెందిన జిల్లా నాయకులు కొప్పుల అశోక్, వూరే లక్ష్మణ్, కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైస్ చైర్మన్‌గా నక్క శీను, డైరెక్టర్లుగా గౌని జంగయ్య, రమావత్ హనుమాన్, మహమ్మద్ ముషావర్, జమ్ముల వెంకటయ్య, గంట మల్లయ్య, రమావత్ రమేష్, రాగిపని అంజయ్య చారి, కే.వెంకటేష్, ఎం.మమత, ఊరే శ్రీనివాస్, యాదగిరి, మేకల జగన్ రెడ్డి సభ్యులను ప్రభుత్వం నియమించింది.

# ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి

## మాజీ చైర్మన్ యాదయ్యను అభినందించిన గ్రామస్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని వేణుగోపాల స్వామి గుడి మాజి చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కాశగౌని యాదయ్య అన్నారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ రచ్చబండ దగ్గర దుర్గామాత విగ్రహాన్ని 9వ సంవత్సరం కూడా వేణుగోపాలస్వామి గుడి మాజీ చైర్మన్ కాశగోని యాదయ్య ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట నరసింహ, వల్లపు. శ్రావణ్, బీరెల్లి మహేందర్, జమ్ముల రవి, జమ్ముల రాజు, పాలకుర్ల శంకర్, మల్లోజు మాధవాచారి, వల్లపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదుల నుండి ప్రజలను కాపాడాలి

## పాలడుగు నాగార్జున




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లాలో సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడి తీవ్ర అనారోగ్యం పాలై లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని ప్రభుత్వ దావకానలో మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు రాత్రి అనంతరం గ్రామంలో ఉదయం జీకే అన్నారం గ్రామాల్లో సిపిఎం శాఖా మహాసభలు జరిగినవి. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు ముందుచూపుతో వివరించాలని తెలిపారు మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి జబ్బుల బారిన పడి ప్రైవేటు దవాఖానాలలో లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. పరిశుభ్రత పారిశుద్ధ్యం పనులను నిధులు కేటాయించి గ్రామాలలో మురికి కాలువలు చెట్లు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు కొత్తపాలెం నుండి అనంతరం వరకు రోడ్డుకి ఇరువైపులా చెట్లు మూసుకొని ప్రజలు ప్రయాణించే పరిస్థితి లేదన్నారు మురికి కాలువలు తీసే పరిస్థితి లేదన్నారు. జీకే అన్నారం గ్రామంలో మురుగు కాలువలు తీయక పూడిపోయి దోమలు ఈగలతో కంపు కొడుతున్నాయని తెలిపారు. గ్రామాలలో వృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేయుటకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని తెలియజేశారు. నేటి వరకు ఒక్క సంక్షేమ పథకం అమలు కోసం ప్రయత్నం చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు ఈ మహాసభలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నలుపురాజు సైదులు మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న మానుపాటి ఎల్లయ్య రుద్రాక్ష రాములు నాంచారమ్మ కొండ అంజయ్య కొండ రాములు తండు శంకర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ కార్యదర్శిగా రుద్రాక్షి రాములు జీకే అన్నారం గ్రామ కార్యదర్శిగా తండు శంకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# అబాకస్ ద్వారా విద్యార్థుల నైపుణ్యం పెంచుకోవాలి

## అబ్బగోని రమేష్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అబాకస్ నేర్చుకోవడం ద్వారా పిల్లలు విద్యలో మరింత నైపుణ్యాన్ని పొందవచ్చని నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ తెలిపారు. ఆదివారం నల్లగొండలోని సిప్‌అబాకస్ ఇనిస్ట్యూట్‌లో డ్రాయింగ్ కాంపిటేషన్‌లో గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ట్రోపీలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిప్ అబాకస్ ద్వారా విద్యార్థులు లెక్కల్లో అద్భుతంగా రాణిస్తారని దానితోపాటు చదువులో శ్రద్ధ పెంపొందించడానికి ఉపయోగపడతాయని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఈలాంటి అదనపు యాక్టివిటీస్ ద్వారా ఉన్నత శిఖరాల చేరుకోగలరని అన్నారు. యువ మనసులను మెరుపు వేగంతో గణితాన్ని జయించే విధంగా సిప్ అబాకస్ తోడుపడుతుందని అన్నారు. విద్యార్థుల్లో లెక్కలపై ఉన్న భయాన్ని పారదోలడానికి ఇలాంటి విద్య దోహదపడుతుందని అన్నారు. సిప్ అబాకస్ నల్లగొండ ఫ్రాంచైజీ హెడ్ పి.భవాని మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మొదటిసారిగా విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఇంటర్నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సిప్ అబాకస్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వారానికి ఒక్కరోజు ఆదివారం మాత్రమే ఈ క్లాసులు ఉంటాయని శిక్షణ పొందిన టీచర్లచే క్లాస్‌లు చెప్పబడతాయని అన్నారు. బస్టాండ్ దగ్గరలో సిప్ అబాకస్ ఇనిస్ట్యూట్ నడుపుతున్నామని విద్యార్థులు తల్లిదండ్రులు మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. డ్రాయింగ్ కాంపిటీషన్లో మొదటి బహుమతి మూడువేల రూపాయలు రెండవ బహుమతి 2000 రూపాయలు మూడవ బహుమతి రూ.1000 ప్రోత్సాహక బహుమతి 1000 రూపాయలు నగదు తో పాటు ట్రోపి, సర్టిఫికెట్ అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్, యువిన్, యశ్వంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి

## - చైర్మన్ పోతంశెట్టి



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాలిటి సరిధిలోని ప్రతి ఒక్కరు తమ బిడ్డల భవిష్యత్ తరాల కోసం మొక్కలే నాటాలని పిలుపుపిచ్చారు మున్సిపాలిటి చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు.వనమహోత్సవంలో భాగంగా పట్టణంలోని 29వ వార్డులో పాల్గోన్ని మాటలాడుతు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పిలుపు మేరకు భువనగిరి మున్సిపాలిటిలో రెండు లక్షల మొక్కలు నాటాలన్న మంచి నిరణయంను ముందుకు తీసుకుపోవడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన భాధ్యత తమపైన కలదని తెల్పారు.రాబోవు తరాల కోసం ఇది మంచి పరిణామము అని తెల్పారు.అందుకు ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు,పూలమొక్కలు పంపిణి చేయడం జరుగుతందని తెల్పారు.ఈ కార్యక్రమములో పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,గ్యాస్ చిన్న,కంసాని వెంకటేశ్,సామలు బాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## సంగ్య తండాలో మద్యపాన నిషేధం పై

# ప్రతిజ్ఞ చేసిన తండావాసులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మానవ శరీరంలో మద్యం ఒక మత్తు ఆ మత్తు పదార్థాలలో మద్యం సేవించడం శరీరంలో అనేక ముఖ్యమైన భాగాలు చెడిపోవడం ఒక వంతు అయితే. మరోవైపు మద్యం సేవించి అనేక కుటుంబాలు రోడ్లపై పడి అధోగతి అవడం కళ్ళముందే కనిపిస్తున్నాయి. కొన్ని కుటుంబాలలో ఆడపిల్లల పెళ్లిలు చేయక మద్యం సేవిస్తున్న కుటుంబ సభ్యులు కుటుంబం భారం మోయలేక చేసిన అప్పులు తీర్చలేక అనేక ఒత్తిళ్లకు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కండ్లముందే కనిపిస్తున్నాయి. ఆ కుటుంబాలకు మద్యానికి బలై అనేక రోగాలు కొనితెచ్చుకుంటున్నారు. సమాజంలో గౌరవంగా ఉండడానికి తుర్కపల్లి మండలం లోని సంగ్య తండా వాసులు మద్యపానం పై తండా వాసులు ఆదివారం ముక్కు మూడిగా ప్రతిజ్ఞ చేశారు. మద్యపాన నిషేధం చేస్తున్నట్లు తీర్మానం చేశారు. తండాలో మద్యం అమ్మ రాదని, మద్యానికి బానిసలై ఆర్థికంగా, విద్యాపరంగా, వెనుకబడి పోతున్నారని, ఎన్నో కుటుంబాలు దిక్కుతోచే స్థితిలో చిందర బంధమవుతున్నాయని, మద్యం సేవించి బాధ్యత లేకుండా ఇంట్లో ఆడవాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇది గమనించిన తండా ప్రజలు ఇలాంటి పరిస్థితి మరొక ఇంటికి రావద్దని తండాలో సంపూర్ణంగా నిషేధించాలని తీర్మానించారు. తండాలో యువకులు, ప్రజల సమక్షంలో బహిరంగంగా ర్యాలీ నిర్వహించారు. తండాలోని బెల్టు షాపులకు సూచనలు అందజేశారు. ఈ నిర్ణయాన్ని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలకు అర్హులు అవుతారని, మద్యం అమ్మినచో లక్ష రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పోలీస్ శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు 50 వసంతాల సందర్భంగా

# విద్యార్థులకు క్రీడా పోటీలు

కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశలోనే సామాజిక దృక్పథాన్ని అలవర్చుకుంటే భవిష్యత్తులో మానవీయ విలువలు పెంపొంది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని పిడిఎస్‌యు పూర్వ విద్యార్థి రాష్ట్ర నేత రాయపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పిడిఎస్‌యు అర్థ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కోదాడలో ఆదివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాలల బాల బాలికలకు నిర్వహించిన వాలీబాల్ పోటీలను పూర్వ విద్యార్థులు పెదనాటి వెంకటేశ్వర్లు, ముత్తవరపు పాండురంగారావు పందిరి నాగిరెడ్డి. పారా సీతయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జార్జి రెడ్డి అమరత్వంతో ఆవిర్భవించిన పిడిఎస్‌యు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఉద్యమించడంతోపాటు సామాజిక సమస్యలపై పోరాటం చేసిందని గుర్తు చేశారు. విద్యార్థులకందాల్సిన ఉపకార వేతనాలు. హాస్టల్ సమస్యలు. విద్యార్థినుల పై వేధింపులు తదితర సామాజిక అంశాలపై పోరాటం చేసిందన్నారు.దీంతోపాటు పౌర హక్కులకు భంగం కలిగిన ప్రతి సందర్భంలోనూ పిడిఎస్‌యు విద్యార్థులు తమ బాధ్యత నిర్వర్తించారని చెప్పారు. పాశ్చాత్య విష సంస్కృతి అంటు వ్యాధుల వ్యాపిస్తున్న నేటి పరిస్థితులు విద్యార్థులు సమాజం పట్ల శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టారెడ్డి, పాకనాటి రాఘవరెడ్డి, డిఎన్ స్వామి, రాపర్తి రామ నరసయ్య, ఎన్ హరి కిషన్ రావు, కోటయ్య, మస్తాన్, వీరభద్రం, మల్లయ్య. ఉదయగిరి, వి.నరసింహారావు, చందర్ రావు పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.



## పునరావాసం కల్పించిన తర్వాతనే

# హైడ్రా పేదల ఇండ్లను తొలగించాలి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : హైడ్రా పేరుతో తొలగిస్తున్న పేదల ఇండ్లకు పునరావాసం కల్పించిన తర్వాతనే ఇండ్లను తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆదివారం రోజున నేరడుగొమ్ము మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో పాటు ఆనుకొని ఉన్న జిల్లాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ కుంటలు చెరువులు నాళాలు భూములలో అక్రమంగా నిర్మించుకున్న ఇండ్లను తొలగించడం హర్షించదగ్గ విషయమే కానీ పొట్టకూటి కోసం హైదరాబాదుకు వచ్చి జీవనం గడుపుతూ తల దాచుకోవడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెలను పునరావాసం కల్పించకుండా ప్రత్యేక మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమని వెంటనే రెండు మూడు నెలల గడువిచ్చి ప్రత్యేకమైన నివాసాలను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పోయిన సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో రైతులకు కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ఈ రాష్ట్రాన్ని పది సంవత్సరాల కాలంలో పరిపాలించిన కెసిఆర్ యువతకు ఉపాధి కల్పించడంలో వ్యవసాయ కార్మికుల్ని రైతులని దళిత గిరిజన బలహీన వర్గాల ప్రజల్ని ఆదుకోవడంలో ఘోర వైఫల్యం చెందాడని, విమర్శించారు. నీళ్ల నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కుటుంబం మాత్రమే రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత బాగుపడిందని ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని కేసీఆర్ పాలన విరక్తి చెందిన ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మా బతుకులు బాగుపడతాయని ఆశించి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చారని గుర్తు చేశారు.అధికారంలో వచ్చేముందు ఇచ్చిన హామీల్ని నేటికీ అమలు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని ముఖ్యంగా అధికారంలోకి వచ్చి వెంటనే రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికీ 40% మంది రైతులకు మాత్రమే మాఫీ చేశారని ఇంకా 60 శాతం మంది రైతులు రుణమాఫీ అవుతుందని ఎదురుచూస్తున్నారు వెంటనే నిబంధనలను తొలగించి కండిషన్ లేకుండా రెండు లక్షల లోపు, రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ అన్నారు.రైతు బంధు పథకాన్ని పంట సహాయం కింద అందిస్తామని చెప్పినా జూన్,జూలై, ఆగస్టు,సెప్టెంబర్ నాలుగు నెలలు గడుస్తున్న నేటికి ఏ ఒక్క రైతుకు రైతు సహాయం అందలేదని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతుబంధు రైతుల ఖాతాల్లో వేయాలని కోరారు.ముఖ్యంగా గత ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేసింది కానీ నేడున్న ప్రభుత్వం రైతులకు బీమా పథకాన్ని అందించే విషయంలో నేటికీ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టాల్సిన భీమా రుణాన్ని చెల్లించకపోవడం మూలంగా నేడు రైతు చనిపోతే బీమా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వెంటనే రైతు బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులకు ఇచ్చిన హామీలతో పాటు వ్యవసాయ కార్మికులకు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,500 రూపాయలు ఇస్తానని చెప్పారు. నేటికి వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీల్ని అమలు చేయలేదు అలాగే పెన్షన్ 4000 చేస్తామని చెప్పారు.అది కూడా అమలుకు నోచుకోలేదు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కమిటీ సభ్యుడు రాసనూరి ముత్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నల్లా వెంకటయ్య,మండల కార్యదర్శి నాగటి నాగరాజు, నాయకులు బిజిలి లింగయ్య,వో.యాదగిరి. మూడవత్ తాల్య, మేడి వెంకటయ్య, కాశయ్య, పి.రవీందర్, దానయ్య, నగేష్, జగ్రము పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో రాగ రమ్య కార్యక్రమములో పాల్గోన్న శంకర నారాయణ



భువనగిరి మేజర్‌న్యూస్ః స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో జరిగిన రాగ రమ్య కార్యక్రమములో ముఖ్య అతి ధిగా శంకర నారాయణ. విశిష్ట అతిధిగా పంతాంజలి, నిర్వహకురాలు రమ్య, కళా ప్రదర్శనలు చిన్నారులు చేసి ఆహుతులను ఆలరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం సౌభాగ్య రిసార్ట్‌లో 1998 - 99 ఎస్-ఎస్‌సి బ్యాచ్ ఆధ్వర్యంలో 25 సంవత్సరముల సెలబ్రేషన్స్ చాలా అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దాదాపుగా ఒక పది నుంచి 20 మంది గురువులు, 120 మంది విద్యార్థి, విద్యార్థినులు హాజరయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకుంటూ చాలా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ,బాలరాజు, ప్రకాష్, సార మల్లేష్, శ్యామ్, జానకిరామ్, శ్రీకాంతాచార్యులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లిలో ఉన్న ప్రభుత్వ




పాలిటెక్నిక్ కాలేజీకి చెందిన 2008 నుంచి 2011 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంగా ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు తెలుసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన లెక్చరర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు మురళీధర్ రెడ్డి, రాఘవేంద్ర, రాములు, రాజేశ్వరి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, రామానాయుడు, విద్యార్థులు కొంతం ఉదయ్ గౌడ్, రాంబాబు, నర్సింహ్మారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నరేష్, ప్రకాష్, పార్థసారథి, మానన, మీనా తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** స్నేహం అనేది ఓ మధురమైన గొప్ప జ్ఞాపకమని, మరచినా మరుపురానిదని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనీ నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1998-1999) విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారితో పాటు పలువురు పూర్వ ఉపాద్యాయులు మాట్లాడుతూ మనుషులు వీడి, దశాబ్దాలు గడిచినా మనస్సులు కలవాలని ఏర్పాటు చేసుకునే సమ్మేళనమే అత్మీయ సమ్మేళనమని అభిప్రాయ పడ్డారు. ఎన్నెన్నో జ్ఞాపకాలు, సరదాలు, సంతోషాలు, చిలిపి పనులు, కలహాల కలయికే ఈ ఆత్మీయ సమ్మేళనంలో భాగమని అన్నారు. నేడు మనం ఎక్కడ ఉన్నా పూర్వాన్ని మర్చిపోలేమని, బాల్యం అనేది ఓ మధురానుభూతిని మిగుల్చుతుందని గుర్తు చేశారు. అయినప్పటికీ నేడు మనమంతా ఈ వ్యవస్థలో నిలద్రొక్కుకున్నమంటే నాడు ఏర్పడ్డ విద్యా సంస్థయే ముఖ్యమన్నారు.వ్యక్తులు మారుతూ ఉంటారు కానీ వ్యవస్థలను మార్చలేమని, అందుకు మనమంతా వాటినే నమ్ముకొని ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా మున్ముందు ఎవరికి ఏటువంటి పరిస్థితుల్లోనైనా సమస్యలు తలెత్తితే ఇంతే దృఢ సంకల్పంతో పరిష్కారం చూపేందుకు కలిసి కట్టుగా ముందుకు సాగాలని పూర్వ విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ ఉపాద్యాయులు బొక్క వీరారెడ్డి, ఎం.దీన్ దయాళ్ రెడ్డి, ఎం.సోమిరెడ్డి, మంజుల, లింగయ్య,వెంకట్ రెడ్డి, శ్యామ్, శరత్‌లు హాజరు కాగా విద్యార్థులు ఉపేందర్ రెడ్డి, దేవేందర్, రాజశేఖర్, చంద్రయ్య, లక్ష్మణ్, ఉమ, కవిత తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికుల పొట్ట కొట్టొద్దు

## ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డుకు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్రూట్మెంట్ బియ్యాన్ని పురుగుల సాకుతో మార్కెట్ యార్డ్‌కు బియ్యం రాకుండా చేసి హమాలీ కార్మికుల పొట్టలు కొట్టొద్దని, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు యధావిధిగా బియ్యం వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించి సుమారు 150 హమాలీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని కోరారు. ఆదివారం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని హమాలీ కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ 2012 సంవత్సరంలో భువనగిరి పట్టణంలోని కిసాన్‌నగర్‌లో సుమారు 3 కోట్లతో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ నిర్మించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు 11 సంవత్సరాలుగా మార్కెట్ యార్డ్ లో బియ్యం దిగుమతి చేస్తున్నారని. కరోన నుండి మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు నిలిపివేశారని, ఇప్పుడు బియ్యం కూడా రాకుండా చేస్తున్నారని, మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. భువనగిరిలో బీహార్, ఇతర రాష్ట్రలకు చెందిన హమాలీలు అతి తక్కువ కూలికు ఇక్కడ పనిచేయడంతో స్థానిక హమాలీలకు ఉపాధి లేకుండా పోయిందని. వచ్చే పనిని మార్కెట్ శాఖ అధికారులు రాకుండా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ప్రైవేట్ గోడౌన్లకు లబ్ధి చేకూరే విధంగా భువనగిరి మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని అయన ఆరోపించారు. వెంటనే భువనగిరి కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో బియ్యం దిగుమతి చేయుటకు మార్కెటింగ్ షాక్ అధికారులు ఆదేశాలు జారీ చేయాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అధికారులతో మాట్లాడి 3 రోజులలో సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ కార్మికులు వల్దస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహా, కృష్ణ, జగన్, మల్లేష్, లింగస్వామి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరస్ ఫెయిర్-2024

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శాన మరియు విక్రయం ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయబడిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్దాన్,గోవా, అస్సాం, తమిళనాడు రాష్ట్రంల పుండి హస్తరళలు,స్వయం సంఘాల ద్వార తయారు చేసిన వస్తువులు సందర్శన విక్రయ నిమిత్తం “సరస్ ఫెచిన్-2024”ఈ ఎగ్జిబిషన్ పిపుల్స్ ప్లాజా,పి.వి.యన్ మార్గ్ నందు తేది 27.09.2024 నుండి 07.10.2024 వరకు నిర్వహిచబుడుతుంది.అందుకు సంబందించి జిల్లా గ్రామీఫాభివృద్ధి సంస్ద అద్వర్యంలో మహిళా సంఘంల ప్రతినిధులు 85 మంది బయలుదేరిన సందర్బంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి,మందడి ఉపేందర్‌రెడ్డి విజిలెన్స్ అధికారి చేతుల మీదగా జెండా ఊపి బయలుదేరినారు.ఈ కార్యక్రమములో మహిళ సంఘం సభ్యులు,డిపిఎం,ఎపిఎంలు పాల్గోన్నారు.



# పట్టాలోచ్చిన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్దలాలు ఇవ్వాలి

## - మాయ కృష్ణ



భువనగిరి మేజర్‌న్యూస్ఃబోమ్మాయి పల్లి లోని 700 సర్వే నెంబర్‌లో 105 మందికి గతంలో పట్టాలు వచ్చినాయని,వారందరికి వెంటనే ఇండ్ల స్దలాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా ఆదివారం పట్టణంలోని తాతానగర్ కాలనీలో 12వ శాఖ మహసభ ను కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్బంగా మాయ కృష్ణ మాటలాడుతు తాతానగర్ ఏర్పాడి 30 సంవత్సరాలు కావస్తున్న నేటికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెల్పారు.వెంటనే కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్బంగా శాఖ కార్యదర్శి వల్దాస్ అంజయ్యను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమములో పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య,బందెల ఎల్లయ్య,సభ్యులు మామిడి భారతమ్మ,జంగమ్మ,సుందరయ్య పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలను అదుపులో పెట్టాలి

## తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : బతుకమ్మ దసరా పండుగల సీజన్ దగ్గర పడుతున్నా కొద్ది నిత్యావసరవస్తువుల ధరలు కొండెక్కుతున్నాయని ప్రభుత్వం పెరుగుతున్న ధరలను పెరుగకుండా అదుపులో పెట్టాలని అందుకోసం తగిన చెర్యలు చేపట్టాలని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు నూనెలు, పప్పులు, ఉల్లిగడ్డ, కూరగాయలు ఏది కొందామన్నా ధరలు అందుబాటులో లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వస్తువు తెద్దామన్నా కొనబోతే కొరివి అనే విధంగా నిత్యావసరాలాధరలు పెరిగియని పాలకులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే అధికారులను అప్రమత్తం చేసి నిత్యావసరాల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చెర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి. విధాన నిర్ణయాల్లో భాగస్వామ్య విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు.

సూర్య



# మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి



మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తం రెడ్డి (ఫైల్ ఫోటో )



మామ పురుషోత్తం రెడ్డి మృతదేహం వద్ద విషాదంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వారి కుటుంబ సభ్యులు



మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను పరామర్శిస్తున్న వైయస్ షర్మిల, లక్ష్మీనారాయణ రెడ్డి రామారావు తదితరులు.



నివాళులర్పిస్తున్న ఎర్నేని బాబు తదితరులు

కోదాడ, మేజర్‌న్యూస్ : నీటిపారుదల శాఖ, పౌరసరపాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. దీంతో మంత్రి కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె, మంత్రి ఉత్తమ్‌మార్ రెడ్డి పెద్ద కుమారుడు. పురుషోత్తం రెడ్డి మరణ వార్త తెలియగానే మంత్రి ఉత్తమ్‌తోపాటు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు వారి పర్యటనలను రద్దు చేసుకున్నారు. పురుషోత్తం రెడ్డి రెడ్డి స్వగ్రామం తుంగతుర్తి నియోజకవర్గ పురుషోత్తం రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. అదేవిధంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలి వెళ్లి పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను పరామర్శించారు. కోదాడ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్యతో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు హైదరాబాదుకు తరలి వెళ్లారు.

# దశదిన కర్మకు హాజరు అయిన కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కూరెళ్ళ రమణాచారి సతీమణి ఇష్ట బంతి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గణేష్, కౌన్సిలర్ మారగోని గణేష్, హారేస్ రవి, కొండ అంజయ్య, బైరగోని శేఖర్, నల్గొండ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కారింగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌కు ఆయాను నియమించాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 2 లో ఆయా పోస్టును భర్తీ చేయాలని అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఆయా చనిపోవడంతో అంగన్వాడీ కేంద్రంలో పోస్టు ఖాళీగానే అన్నారు. పిల్లలకు ఆయా లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలు 60 మంది ఉన్నారని, ఫ్రీ స్కూల్ పిల్లలు 20 మంది ఉన్నారని, తల్లులకు పిల్లలకు, న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడానికి అంగన్వాడి సెంటర్లో అన్ని పనులు అంగన్వాడి టీచర్ ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, ఐసిడిఎస్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ కేంద్రానికి ఆయాను నియమించాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన భయ్యా గురవయ్య ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు మృతుని కుటుంబ సభ్యులకు ఒక క్వింటాల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, మాజి వార్డ్ మెంబర్లు బయ్య లింగయ్య, గాజుల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, సీనియర్ నాయకులు గాజుల ఆంధ్రయ్య, వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ప్రవీణ్, గంగయ్య, నరసయ్య, సంకిపాంచి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ కొరకు దైవ సేవకుల ప్రార్థన

## హద్దుల కొరకు 2018 నుండి అప్పీల్ చేస్తూనే ఉన్నాము

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా సమీపంలో ఉన్న కొత్తపల్లి రైతు వేదిక ప్రక్కన ఉన్న క్రిస్టియన్ మైనార్టీ కమిటీ హాల్ నిర్మించుటకు క్రిస్టియన్ మైనార్టీ కమిటీ స్వాధీనంలో కబ్జాలో ఉన్న స్థలంలో దైవ సేవకులు మరియు సంఘ పెద్దలతో కలిసి స్థానిక శాసనసభ్యులు ఎంపీ పెద్దలు జానా రెడ్డి ద్వారా ప్రభుత్వ అధికారులైనా రెవెన్యూ శాఖ ద్వారా త్వరగా హద్దులు వేయించి అధికారికంగా క్రిస్టియన్ కమ్యూనిటీ హాలుకు స్వాధీన పరుచుటకు నాగార్జునసాగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నంద్యాల ఎలీషా రావు ఆధ్వర్యంలో కమిటీలో ఉన్న సేవకులు మరియు సంఘ పెద్దలతో కలిసి ప్రార్థించడం జరిగింది. ఈ కమిటీ హాల్ కొరకు 2018 నుండి ఈరోజు వరకు అధికారికంగా హద్దుల కొరకు అప్పీల్ చేస్తానే ఉన్నాం. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు అంబటి సీమోను. కోశాధికారి కందుల సామేలు బొజ్జ రాజు, ఏసన్న, రాజ్ పాల్, మోషే, మనోహర్ సేవకులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# మార్క్సిజమే ప్రపంచ మానవాళికి మార్గదర్శకం



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలంలో గాంధీనగర్ సిపిఎం పార్టీ శాఖ ఏడవ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి మార్క్సిజం మాత్రమే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈరోజు ప్రపంచం అంతా కూడా కమ్యూనిస్టు పార్టీ వైపు ప్రజలు కదులుతున్నారు అన్నారు. యావత్ ప్రపంచంలో కొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభం ఏర్పడి ప్రజలు తిరగుబడుతుంటే ఆ దేశ అధ్యక్షులు పారిపోయే పరిస్థితి నెలకొన్నది ఈ సంక్షోభ సమయంలో మార్క్సిజం ఎర్రజెండా సిద్ధాంతాలే తప్ప ప్రజలను ఎవరు కాపాడ లేదని అని తెలుసుకొని ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు. అమెరికాలోని చీలి, బులీలియో మెక్సికో నికరగావా వెనుజుల దేశాల్లో కూడా వామపక్ష ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. అదే విధంగా కొన్ని రోజుల క్రితం శ్రీలంక దేశంలో కూడా మార్క్ లిస్ట్ నేత అనురకుమారా దిసనాయకే ఆధ్వర్యంలో ఆ దేశ అధ్యక్షునిగా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అయింది. ఆదేవిధంగా మన దేశంలో ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 150 లక్షల కోట్ల అప్పుచేసి ప్రజలపై పన్నుల రూపంలో పెను భారం వేసి దేశం ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తున్నారు అని అన్నారు. ఈ ప్రభుత్వం ఈ విధంగానే పాలన కొనసాగిస్తే రానున్న కాలంలో భారత దేశ ప్రజలందరి ఈ దేశానికి మహోత్తర మైన సిద్ధాంతం గల మార్క్సిజం మాత్రమే భారత మానవాళికి మార్గదర్శకం అవుతుంది అన్నారు. ఈ శాఖ మహాసభలో గాంధీనగర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా బి ప్రసాద్ సహాయ కార్యదర్శిగా ఈదయ్య ను శాఖ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ సీనియర్ నాయకులు పాపా నాయక్, కోటిరెడ్డి, దయానంద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ది ఇండియా సిమెంట్స్ ఆధ్వర్యంలో

# మెగా హెల్త్ క్యాంప్




దామరచర్ల, మేజర్‌న్యూస్ : వాడపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ది ఇండియా సిమెంట్ లిమిటెడ్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నల్గొండ పట్టణం నుండి రివర్ నిమ్స్ హాస్పిటల్ వారిచే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ది ఇండియా సిమెంట్స్ పర్సనల్ మేనేజర్ మోజేష్ మాట్లాడుతూ గ్రామంలో సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ వైద్య శిబిరం నిర్వహించడం వలన పేద ప్రజలు కు లబ్ధి చేకూరుతుంది సుమారు 500 మందికి పైగా షుగర్, బీపీ, ఈసీజీ, రక్త పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది అని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మాధురి స్త్రీల వైద్య నిపుణులు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తగా ఉండాలని వర్షం నీరు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు పాటించాలని డెంగ్యూ, మలేరియా, టైయీా పాడ్ వంటి వ్యాధులకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాడపల్లి ఎస్సై ఇరుగు రవి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ఎండి యూసుఫ్, కొందుటి సిద్దయ్య , ఎల్ వి సత్యనారాయణ, సైదయ్య, కోటేశ్వరరావు, రివర్స్ నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, ఇండియా సిమెంట్స్ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీనుబాబు వారి సిబ్బంది పాల్గొన్నారు.